17వ

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,26 ఏప్రిల్ 2024




## జేఈఈ మెయిన్స్‌లో జిబిఆర్ విద్యార్థుల అత్యుత్తమ ర్యాంకులు




**– అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సత్తి**

**అనపర్తి, మేజర్ న్యూస్ :** జేఈఈ (జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్) మెయిన్స్ 2024 ఏప్రియల్ విడుదలైన ఫలితాలలో అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ విభాగానికి చెందిన ఎం సునీల్ బాబు ఆల్ ఇండియా 240 వ ర్యాంకు,వివిఆర్ వి దత్త ఆల్ ఇండియా 4270వ ర్యాంకు సాధించి జేఈఈ అడ్వాన్స్ క్వాలిఫై అయ్యారని పి ఆర్ ఎల్ స్వామి తెలియజేశారు.అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

లక్షల మంది ఈ పోటీ పరీక్షల్లో పాల్గొనగా జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ అత్యుత్తమ ర్యాంకులు సాధించడం పట్ల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) విద్యార్థులను,వీరికి తర్ఫీదునిచ్చిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు జి.రామారెడ్డి, జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి జగన్నాథరెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్లు బి రత్నారెడ్డి డివిఆర్‌ఏ పాపిరెడ్డి కే హరినాథ రెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి, స్కూల్స్ డీన్ జి.హరిప్రసాద్ వీరందరినీ అభినందించారు.

# అభ్యర్థుల ఖర్చులపై నిఘా



- ప్రత్యేక తనిఖీ బృందాల ఏర్పాటు
- ర్యాలీలు,సమావేశాలు, భోజనాలపై నిరంతర పర్యవేక్షణ
- ఏరోజుకారోజు ఖర్చు వివరాలు ఇవ్వాల్సిందే
- ఎన్నికల సంఘం నిర్ణయించిన ధరలతో ఖర్చు లెక్కింపు
- నామినేషన్ వేసిన తర్వాత అభ్యర్థి ఖర్చులో..
- లోక్‌సభ అభ్యర్థికి రూ.95 లక్షలు..
- శాసనసభ అభ్యర్థికి రూ.40 లక్షలు మించరాదు
- నామినేషన్ రోజే కోట్లు ఖర్చు చేస్తున్న అభ్యర్థులు

సార్వత్రిక ఎన్నికల రణరంగంలో రాజకీయ పార్టీలు తాడో పేడో తేల్చుకోవడానికి రాబోయే 18 రోజులే కీలకం... నామినేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో ఇప్పటివరకు జరిగే తంతు ఒక ఎత్తు అయితే ఇకముందు జరగబోయేది ఇంకో ఎత్తు. అభ్యర్థుల రోజువారీ కదలికలపై ఎన్నికల నిబంధనల నీడ వెన్నాడుతూ ఉంటుంది. ఇప్పటికే కొందరు అభ్యర్థులు దీన్ని దృష్టిల పెట్టుకుని అన్నీ సర్దేసినట్టు చెబుతున్నారు. సామాజికవర్గాలు, మహిళా గ్రూపులు, యువత టార్గెట్‌గా అంతా వ్యవహారం గుట్టుగా సాగుతోంది..ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పెట్టే ఖర్చుల వివరాలను లెక్కించడం ప్రహసనమే. ఆయా వివరాలను అభ్యర్థులు ఖచ్చితంగా చెబుతారా.. ఒకవేళ చెబితే గెలిచిన అభ్యర్థుల్లో ఏ ఒక్కరి ఎన్నికైనా చెల్లుతుందా... అనే సందేహాలు రావడం సహజం. ఎన్నికల సంఘం నిర్ణయించిన ఖర్చు పరిమితి మొత్తం రెండు, మూడు రోజులకు కూడా సరిపోదనడంలో సందేహమేదైనా ఉందా.. కాని ఏదో గుడ్డిలో మెల్ల..అన్నట్టుగా వ్యవహరించడం తప్ప. ఇకపోతే నామినేషన్ వేసిన తర్వాత నుంచి ఎన్నికలు పూర్తి అయ్యేవరకూ చేసిన ఖర్చు వివరాలను ఏరోజుకారోజు తెలపాలి. లోక్‌సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసనసభ అభ్యర్థి రూ.40 లక్షలు ఖర్చు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఖర్చులు దాటితే... వారి ఎన్నిక చెల్లదు, బస్సు, ట్రాక్టర్, కారు, ఆటో ఇలా వాహనాల లెక్కలు.. జెండా, కండువా, బ్యానర్, ఫ్లెక్సీ ఇలా సామాగ్రి లెక్కలు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బిర్యానీ, భోజనం ఇలా తినుబండారాల లెక్కలు.. ఈవిధంగా ఎన్నెన్నో వాటికి ఖర్చు వివరాలను ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఆ లెక్కల వివరాలను గణించడానికి ప్రతీ పోటీదారుడి ఖర్చుల లెక్కలు తేల్చడానికి ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసింది. అభ్యర్థుల ప్రతీ ఖర్చును ఫొటోలు తీస్తూ..ఆ వివరాల లెఖ్ఖపై అధికారులు నిఘా పెట్టగా.. అభ్యర్థులు మాత్రం ఆ లెక్కలకు తూట్లు ఏవిధంగా పొడవాలనే పనిలో నిమగ్నమయ్యారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

- మిగతా 2 లో..

## ఎన్నికల వేళ నాయకుల హడావుడి



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : శ్రీరస్తు శుభమస్తు ఎక్కడ చూసినా పెళ్లిళ్ల సీజన్, ఎన్నికల హడావిడి చేస్తున్నాయి. ప్రతీ వేడుకలో నాయకులు, తమ కార్యకర్తల వివాహాలకు హాజరవుతున్నారు. ఒక ప్రక్క ప్రచారం, మరో పక్క పెళ్లిళ్లు విపరీతమైన ఉష్ణోగ్రతలు, ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు శ్రీరామగిరి పంచాయతీలో వై.ఎస్.ఆర్. పార్టీ,కార్యకర్త వివాహానికి మండల మెయిన్ కేడర్ మొత్తం కదిలి వెళ్ళింది.ప్రస్తుతం వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గ్రామస్తులు,వై.ఎస్.ఆర్, పార్టీ నాయకులతో పెళ్లి పందిరి కలకలాడింది.ఈ పెళ్లి రిశెప్షన్ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,రాష్ట్రఎస్.సి.సెల్ కార్యదర్శి మాచర్ల గంగయ్య, రాష్ట్ర నాయకులు, వ్యవసాయ మండలి సలహా సభ్యులు ముత్యాల శ్రీనివాసరావు,మండల జె.ఏ.సి.కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలకృష్ణ(బాలు)సర్పంచ్ పిట్టా రామారావు, పార్టీ క్రియాశీలక సభ్యులు మోడెం నరేశ్,మామిడి బాలాజీ, మోడెం రాజేష్,వాదం అనిల్,నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## విజయం మనదే.. ధర్మమే గెలుస్తుంది..

**– సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రజలలో ప్రచారం చేయాలి**
**– ఆత్మీయ సమావేశంలో రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ వెల్లడి**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** వచ్చే ప్రభుత్వం మనదేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొవ్వూరు లోని పరిమి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చి ఎన్నికలలో విజయం సాధించేది మనమేనని కార్యకర్తలు నాయకులకు భరోసా కల్పించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలలో విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో రెండు వేల పరిశ్రమలు వచ్చాయని, నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటిలో 1లక్ష ,90 వేలు ప్రభుత్వ ఉద్యోగాలు కాగా మిగిలినవి ప్రైవేట్ ఉద్యోగాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి లేరని అన్నారు. ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత మొట్టమొదటి సంతకం వాలంటీర్ల ఫైల్ పైనే చేస్తారని వాలంటీర్లకు కూడా భరోసా కల్పించాలని సూచించారు. పేదరికం తగ్గించి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మనమంతా రక్షించుకోవాలని అన్నారు. వచ్చి ఎన్నికలలో రెండు ఊర్లో ఉంటాయని ఒకటి కొవ్వూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తలారి వెంకట్రావు మరో ఓటు తనకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపు ఇచ్చారు.

## ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోండి

**– ఎమ్మార్వో మురళి**

**కూనవరం, మేజర్ న్యూస్ :** ఓటర్లకు అవగాహన కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలం తహసీల్దార్ ఆర్వి మురళి కృష్ణ టేకులబోరు గ్రామము సందర్శించి గ్రామము లో గత కొద్ది కాలంగా ఎండ తీవ్రతతో పాటు తీవ్ర వడగాలు లు విస్తున్నందున ప్రతి యొక్క ఓటర్ ఎండ దెబ్బ తగలకుండా రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఓటర్ ఉదయ కాలములోనే తమ ఓటు హక్కును వినియోగించుకోవలసినదిగా ఓటర్లు లకు సూచనలు చేసి విజ్ఞప్తి చేశారు. ఎండ దెబ్బ తగలకుండా తలకు టోపీ పెట్టుకోవాలి/ రుమాలు కట్టుకోవాలి. ఎక్కువగా మజ్జిగ,మంచి నీరు, గ్లూకోజు, నిమ్మరసం, కొబ్బరినీరు త్రాగాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు.

## జె.తిమ్మాపురంలో స్వీప్ కార్యక్రమం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండల ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ ఉషా రాణి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం గురువారం పెద్దాపురం మండలం, జె.తిమ్మాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉషారాణి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో నూరుశాతం పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కావున ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని, అలాగే స్వీప్ లక్ష్యం నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని, ఓటు ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలని ఆమె తెలిపారు. అనంతరం జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఓటు హక్కు విలువను ఆమె వివరించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుపుతూ మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎం.డి.సుభాని, సచివాలయ సిబ్బంది, లక్ష్మణరావు, మహిళలు, తదితరులు ఉన్నారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దవులూరి నామినేషన్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దవులూరి దొరబాబు గురువారం పెద్దాపురం ఆర్వో కార్యాలయంలో నామినేషన్ వేశారు. దీనిలో భాగంగా ఈయన దవులూరి క్యాంప్ కార్యాలయం నుంచి వేలాదిమంది వైసిపి నాయకులు, కార్యకర్తలతో భారీ ఊరేగింపు ర్యాలీగా సామర్లకోట పట్టణం మీదుగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, స్వర్ణ దేవాలయం మీదుగా ఆర్వో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ఓటు వినియోగంపై "సెల్ఫీ పాయింట్"




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకుంటా.. అన్న నినాదంతో ఓటర్లను చైతన్యవంతం చేసే దిశగా అధికారులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సిస్టమేటిక్ ఓటర్స్, ఎడ్యుకేషన్ & ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)లో భాగంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దాపురం పురపాలక సంఘంలో సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లతో పాటు, ఓటు హక్కు ఉన్నప్పటికి ఓటు వేసేందుకు నిరాశక్తత కనబరిచే ప్రజలలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేస్తున్నామని ఎంసిసి కన్వీనర్ మరియు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఓటర్ల కోసం సెల్ఫీ పాయింట్ పేరుతో ఈ బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. యువత చైతన్యవంతులై ఓటు విలువ, ప్రాధాన్యతను అర్థం చేసుకుని ఖచ్చితంగా వచ్చే మే13న జరిగే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం దీనిలో భాగంగా పెద్దాపురంలో అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.ఎల్.అనూషరాయ్, వంశీ, సిహెచ్.ఆంజనేయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఘాకోల్లపు సుబ్బారావు, శ్రీమతి నాగరత్నం వైశ్య హాస్టల్ గృహప్రవేశం రేపే...



**– శ్రీఘాకోల్లపు శివరామ సుబ్రహ్మణ్యం దంపతులచే వ్రతం**
**– 200 మంది వైశ్య విద్యార్థులకు వసతి**
**– జిమ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్ సౌకర్యాలు**
**– పూర్తి ఆరోగ్యభరితమైన 60 రూములు, ప్రతీ ఫ్లోరులో లాంజ్**
**– 1660 చ.గజాల స్థలంలో 1100 చ.గజాలలో రెండు బ్లాకులుగా నిర్మాణం**
**– వైశ్య హాస్టల్ అధ్యక్షులు కోట్ల కనకేశ్వర రావు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు రోడ్ టొయోట షోరూమ్ వెనుక అత్యాధునిక వసతులతో నిర్మించిన శ్రీఘాకోల్లపు సుబ్బారావు ,శ్రీమతి నాగరత్నం వైశ్య హాస్టల్ నూతన భవనానికి ది 26 ఏప్రిల్ శుక్రవారం ఉదయం 10.31నిముషాలకు గృహప్రవేశ మహోత్సవం నిర్వహిసున్నట్లు వైశ్య హాస్టల్ అధ్యక్షులు కోట్ల కనకేశ్వర రావు(కనకేష్) తెలిపారు.ఎపిఐఐసి మాజీ అధ్యక్షులు,రాష్ట్ర ఆర్య వైశ్య సంఘాల నాయకులు,రాజమహేంద్రవరం వైశ్య హాస్టల్ గౌరవ అధ్యక్షులు శ్రీఘాకోల్లపు శివరామ సుబ్రహ్మణ్యం,శ్రీమతి మీనాక్షి దంపతులచే ఈ గృహప్రవేశం మహోత్సవం,శ్రీ రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.ప్రస్తుతమున్నహాస్టల్ భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోకపోవడంతో ప్రధానంగా శ్రీఘాకోల్లపు శివరామ సుబ్రహ్మణ్యం మార్గ దర్శకత్వంలో పలువురు దాతల సహకారంతో ఈ నూతన భవన నిర్మాణం చేపట్టినట్లు కనకేష్ తెలిపారు.1660 చ.గజాల స్థలంలో 1100 చ.గజాలలో రెండు బ్లాకులుగా ఈ నూతన భవన నిర్మాణం చేపాట్టామని ,ఇందులో ఒక బ్లాకులో 60 గదులు అత్యాధునిక వసతులతో 5 అంతస్తులలో,ప్రతీ అంతస్తులో ఒక విశాలమైన లాంజ్ తో సహా నిర్మించామన్నారు.రెండవ బ్లాకులో పరిపాలన విభాగం ,అత్యాధునిక జిమ్ ,కంప్యూటర్ ల్యాబ్ ,లైబ్రరీ ,కాన్ఫరెన్స్ హాల్ వంటివి ఏర్పాటు చేశామన్నారు .ఈ హాస్టల్లో సుదూర ప్రాంతాలనుండి రాజమహేంద్రవరం విద్యాభ్యాసం నిమిత్తం వచ్చే వైశ్య విద్యార్థులకు వసతి ఉచితంగా కల్పిస్తామమన్నారు .ఏడాదికొకసారి వారి ఆహార ఖర్చులో డిస్కౌంట్ ,కొంతమందికి స్కాలర్ షిప్ వంటివి కూడా కల్పిస్తామని కనకేష్ తెలిపారు.త్వరలోనే మంచి సమయం చూసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ హాస్టల్ కమిటీకి తాను అధ్యక్షుడిగా ఉండగా ,సత్యవరపు సత్యనారాయణ కార్యదర్శిగా ,మండవిల్లి శివ కోశాధికారిగా ,డోనర్స్ కమిటీ అధ్యక్షుడిగా కొల్లేపల్లి శేషయ్య ,వైస్ చైర్మన్ గా సత్యవరపు గోకుల మురళి ,కనస్ట్రక్షన్ కమిటీ చైర్మన్ గ కూర్మదాసు ప్రభాకర్,వైస్ చైర్మన్ గా మన్యం ఫణికుమార్ ,వంకాయల శ్రీనివాసరావు కార్యదర్శిగా మరియు కార్యవర్గ సభ్యులుగ మరికొందరు వ్యవహరిస్తున్నామని కనకేష్ వివరించారు. ఈ గృహ ప్రవేశ కార్యక్రమానికి వైశ్య హాస్టల్ కమిటీ సభ్యులు ,దాతలు,జీవిత సభ్యులు ,వైశ్య ప్రముఖులు ,నగర ప్రముఖులు తప్పక విచ్చేయాలని కనకేష్ విజ్ఞప్తి చేశారు.

## వైయస్ జగన్ ప్రజల మనిషి... వైకాపా పేదల పార్టీ

**– ప్రజా సంక్షేమ పథకాల్లో వైఎస్సార్‌సీపీదే అగ్రగామి**
**– మళ్లీ అధికారం వైకాపాదే –మంత్రి వేణు**



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** పేద ప్రజల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల మనిషి అని... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ వ్యాఖ్యానించారు. స్థానిక 27వ డివిజన్లో మాజీ కార్పొరేటర్ బట్లంకి ప్రకాష్ & సబ్బేళ్ల దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వేణు సదరు డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించాలని కోరారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు సమృద్ధిగా అందాలన్న రాష్ట్రం అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందేనని పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల వైఎస్ జగన్ అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి... ప్రతి కుటుంబానికి జగన్ పాలనలో లబ్ధి చేకూరిందని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. గత పాలకులు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తే జగన్మోహన్ రెడ్డి మాటలు చెప్పకుండానే చేతల రూపంలో ప్రజల అవసరాలు తీర్చారని పేర్కొన్నారు.

అటువంటి నాయకుడిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మన రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలబెడతారని అన్నారు. దానికోసం ప్రజలంతా చేయవలసిందల్లా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యే చేయడం ద్వారా జగన్ ముఖ్యమంత్రి అవుతారని మంత్రి వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బాక్సు ప్రసాద్, మాజీ కార్పోరేటర్ మెరపల శ్యామల రావు,కనకాల రాజా,కొల్లి అప్పల రెడ్డి,వనము బుజ్జి,రాజు,కొల్లి నాని,మార్గాని చంటి బాబు, గుత్తుల భాస్కర్,కొల్లి దీపు,రాపర్తి శ్రీనివాస్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పుష్పయాగంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ శృంగార వల్లభ స్వామి దేవాలయంలో స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్త మాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ భూసమేత శ్రీ శృంగార వల్లభ స్వామి వారి శ్రీ పుష్పయాగం అత్యంత వైభవంగా నిర్వహి ంచారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మలేరియాపై ప్రజలకు అవగాహన

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకుని గురువారం చేపల వీధిలోని ప్రజలకు మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ తెలుపుతూ మలేరియా లక్షణాలు, దానికి గల కారణాలు వివరించడం జరిగింది. ఎస్ఇఓ జీవన్ తెలుపుతూ ఇళ్ళల్లోని ఫ్రిజ్, పూలకుండీలలో దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉంటుందని, అతి చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర అభ్యర్థిగా ఆదిమూలం

**– నామినేషన్ల చివరి రోజు తెరపైకి వచ్చిన బీసీ నాయకుడు**
**– పిఠాపురంలో కీలకం కానున్న బీసి ఓట్లు**





**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు బీసీ ఓట్లే కీలకం కానున్నాయా... అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. పిఠాపురం నియోజకవర్గం నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో అందరి చూపు పిఠాపురం వైపు ఉందనడంలో ఏ సందేహం లేదు. చేనేత సామాజిక వర్గానికి చెందిన కీలక నాయకుడు గంగాధర్ నామినేషన్ల చివరి రోజు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. పిఠాపురంలో కాపు సామాజిక వర్గం ఓట్లు సుమారు 85 వేల వరకు ఉంటుందని అంచనా. పిఠాపురం నుండి టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థిగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, వైఎస్ఆర్సిపి నుండి సీనియర్ రాజకీయ నాయకురాలు వంగా గీతా విశ్వనాథ్ పోటీలో ఉన్నారు. కాపు సామాజిక వర్గం నుండి ఉన్న 85000 ఓట్లు ఏ ఒక్కరికి గంపగుత్తగా పడే అవకాశాలు లేవని, ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇరువురికి చెరో సగం ఓట్లు వస్తాయన్న అంచనాలు ఉన్నాయి. ఓసి ఓట్ల స్థాయిలోనే నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గ ఓట్లు సుమారు 90,000 గా ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కీలకంగా మారిన బీసీ సామాజిక వర్గ ఓట్లు ఏ అభ్యర్థి వైపు మొగ్గుచూపితే అభ్యర్థి సునాయాసంగా విజయం సాధిస్తార అనడంలో సందేహం లేదంటున్నారు విశ్లేషకులు. ఎన్నికల్లో కీలకం కానున్న బీసీ సామాజిక వర్గం నుండి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు ఆదిమూలం గంగాధర్ నామినేషన్ వేయడంతో సమీకరణాల లెక్కలు శరవేగంగా మారిపోతున్నాయి. తాను చేనేత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని, ఇతర సామాజిక వర్గాలతో మంచి అనుబంధం ఉందని గంగాధర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో కీలకంగానున్న బీసీ సామాజిక వర్గ ఓట్లలో భారీగా చీలిక ఏర్పడే అవకాశం లేకపోలేదు అన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములను చేనేత సామాజిక వర్గానికి చెందిన ఆదిమూలం గంగాధర్ ప్రభావితం చేస్తారన్న విశ్లేషణలో వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో సైతం సామాజిక వర్గం ఓట్లు ఏ ఒక్కరికో గంపగుత్తగా పడిన దాఖలాలు లేవని, ఆయా అభ్యర్థుల బలాబలాలను బట్టి సామాజిక వర్గ ఓట్లు పడుతుంటాయని, అభ్యర్థుల గెలుపును నియోజకవర్గంలో అధికంగా ఉన్న బీసీ ఓటర్లే కచ్చితంగా ప్రభావితం చేస్తారని రాజకీయ పండితులు చెబుతున్నారు. మొన్నటి వరకు ఉన్న సమీకరణాలు నేడు ఆదిమూలం గంగాధర్ నామినేషన్ వేసి రంగంలోకి దిగడంతో కీలకమైన బీసీ సామాజిక ఓట్లతో పాటు ఇతర సామాజిక వర్గాల ఓట్లను సైతం ప్రభావితం చేస్తారని ఆయన వర్గీయులు చెబుతున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తుకు చివరి తేదీ 26.4.2024

**– మే 8వ తేదీ లోపుగా ఫెసిలిటేషన్ కేంద్రాలలో సమర్పించాలి**
**– మే 8వ తేదీ తరువాత పోస్టల్ బ్యాలెట్ సదుపాయం నిలుపుదల**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎలక్షన్ విధులలో భాగంగా ఎలక్షన్ డ్యూటీస్ పడిన ఉద్యోగులు అందరూ పోస్టల్ బ్యాలట్ కొరకు, ఫార్మ్-12ను వారు పనిచేసే కార్యాలయ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన సహాయ రిటర్నింగ్ అధికారికి 26-4-2024 లోపల సమర్పించవలసి ఉన్నది. తదుపరి తమకు జారీచేసిన పోస్టల్ బ్యాలట్ పేపరును 8-5-2024 లోపల తమకు కేటాయించిన ఫెసిలిటేషన్ కేంద్రములలో సమర్పించ వలసి ఉన్నది. 8-5-2024 తరువాత పోస్టల్ బ్యాలట్ సదుపాయము నిలిపివేయబడుతుంది. కావున ఉద్యోగులు అందరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపి ఎన్జీవో అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహనరావు తెలియజేశారు. ఎలక్షన్ డ్యూటీ చేస్తున్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలట్ సౌకర్యంను విధిగా ఉపయోగించుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవల్సిందిగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏపి ఎన్జీవో పక్షాన కోరారు.

ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి పేపకయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, సహ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, సరేళ్ళ చంద్రరావు,కే.వి.ఎన్.వి.ప్రసాద్, పి.పాండురంగారావు, కోశాధికారి వై.పద్మమీనాక్షి,సంయుక్తకార్యదర్శిఎన్.ఎం.కే.జి.ప్రసాద్, ఎం.వెంకటేశ్వర రావు, ఎన్.వీరబాబు, బి.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి (మహిళ) వి.కమల, మహిళా విభాగం జిల్లా చైర్ పర్సన్ సుజాత మరియు కాకినాడయూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా బండారుకు బ్రమ్మరధం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** జనప్రబంజనంతో నామినేషన్ వేసిన అనంతరం గురువారం మండలంలో కొత్తపేట నియోజకవర్గ టీడీపీ జెనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యనందరావు చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకన్న దర్శనం అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌తో కలసి ప్రారంభించారు. ఉదయం వాడపల్లి, లొల్ల, మెర్లపాలెం గ్రామాల్లోను మధ్యాహ్నం ఉచ్చిలి, పులిదింది, తాడిపూడి, వసంతవాడ,కట్టుంగ గ్రామ వీధులలో ప్రచారం చేస్తూ ఆ,యా గ్రామాల్లో ప్రజాగళం ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా సత్యానందరావు, శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటున్నారని, ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలు అరికట్టి యువతను కాపాడతామని హామీ ఇచ్చారు ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ఎమ్మెల్యే గా గెలిస్తే గ్రామాల్లో చేపట్టె అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు. తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్ రాజు గబ్బర్ సింగ్,తోటకూర సుబ్బరాజు, కరటూరి నరసింహారావు అల్లు వెంకటరమణ కాయలు జగన్నాథం మెర్ల రాము బండారు బాబి కనుమూరి తిరుమలరాజు, దండు రాంబాబు, తోట రజని, అంబుల శ్రీనివాస్, దొడ్డపనేని శ్రీధర్, దొడ్డపనేని త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో పోలీసు తనిఖీలు







**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీసులు మారుమూల గిరిజన గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా, రంపచోడవరం ఓఎస్డీ కేవీ మహేశ్వర రెడ్డి, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహళ్లి ఆదేశాలు మేరకు మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్రరాజు భీమరాజు పర్యవేక్షణలో గుర్తేడు సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు వై. రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు, దారగడ్డ, పోతవరం పరిసర ప్రాంతాలలో గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా డాగ్ స్క్వాడ్ బృందాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. గుర్తేడు పరిసరాల్లో అనేక ముఖ్యమైన ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం గొడుగుమామిడి, వాలుగుడెం గ్రామాలను పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా వచ్చే సార్వత్రిక ఎన్నికలు-2024 పై గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తేడు ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. అదే విధంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, కాబట్టి అందరూ ఎలక్షన్ కోడ్ పాటించాలని, ఎలక్షన్ కోడ్ అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ సాయి కుమార్ తెలిపారు.

# అభ్యర్థుల ఖర్చులపై నిఘా

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటినుంచి ఆయా పార్టీల ఖర్చుపై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా పెట్టింది. దీనిలో ప్రధానంగా అభ్యర్థుల ఖర్చులపై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘాపెట్టింది. మరోవైపు ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు.. ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ముమ్మరంగా ర్యాలీలు, ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రచారంలో ప్రతిదీ ఖర్చుతో కూడుకున్న పనికావడంతో అధికార యంత్రాంగం ఎన్నికల వ్యయాన్ని లెక్కించే పనిలో నిమగ్నమైంది. షెడ్యూల్ విడుదలైన మరుక్షణం నుంచి పార్టీలు చేస్తున్న వ్యయాన్ని నయా పైసాలతో సహా లెక్కిస్తున్నారు. షెడ్యూల్ తేదీ నుంచి జరిగే ఖర్చు మొత్తం అయా పార్టీల ఖాతాలలో చూపిస్తారు. నామినేషన్ వేసిన నాటి నుంచి అభ్యర్థుల ఖర్చులో లెక్క చూపిస్తారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ప్రత్యేక బృందాలు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నాయి. ఆ నియోజకవర్గంలో జరిగే ప్రధాన రాజకీయ పార్టీల సమావేశాలు, ఆ సందర్భంలో భోజనాల ఏర్పాటు చేస్తే ఖర్చులు లెక్కించి అయ్యా పార్టీల ఖాతాలో చూపిస్తున్నారు.లోక్ సభ స్థానానికి పోటీ చేసే అభ్యర్థికి రూ.95 లక్షలు, శాసనసభ స్థానానికి పోటీ చేసే అభ్యర్థికి రూ.40 లక్షల వరకు ఖర్చును ఎన్నికల సంఘం పరిమితి విధించింది. ఎన్నికల సంఘం నిర్ణయించిన ఈ పరిమితి మేరకు నామినేషనుకు ముందు రోజే అభ్యర్థి జాతీయ బ్యాంకులో కొత్త ఖాతాను ప్రారంభించి ఆ మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. నామినేషన్ తర్వాత నుంచి ర్యాలీలు, సమావేశాలు, భోజనాలు, వాహనాలు, సౌండ్ సిస్టమ్ తదితర ఎన్నికల నిమిత్తం చేసే ఖర్చులన్నింటినీ అభ్యర్థి ఖాతా నుంచి మాత్రమే చెల్లించాలి. ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ నిర్వహించినప్పుడు.. ఆటోలు, కార్లు, మోటారు సైకిళ్ల వివరాలు, ఫ్లెక్సీలు, లౌడ్ స్పీకర్లతోపాటు జెండాలు, కండువాలు, పోస్టర్లు, కరపత్రాలు తదితర ఎన్నికల సామగ్రి... భోజనాల ఖర్చు ఎంత తదితర అంశాలను పరిశీలించి జిల్లా కమిటీ విడుదల చేసిన స్టాండర్డ్ రేట్స్ ఛార్జ్ ప్రకారం ఖర్చును లెక్కిస్తారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల్లో ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్ చేసే ఖర్చును అభ్యర్థుల ఎన్నికల వ్యయంలోకి తీసుకుంటారు. ఎన్నికల వ్యయానికి సంబంధించి జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీటిలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు (ఎఫ్ఎస్ఇ), స్టాటిక్ సర్వైలెన్ టీమ్స్ (ఎస్ఎసిటి), మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ టీమ్స్ (ఎంసిసి), వీడియో సర్వైలెన్ టీమ్స్ (విఎస్), వీడియో వ్యూయింగ్ టీము (వివిటి)లు ఉన్నాయి.

ఈ బృందాలు ఎన్నికల నియమావళి సక్రమంగా అమలు జరిగేలా కృషి చేస్తాయి. అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, వారి కింద అకౌంటింగ్ టీ ములు ఉంటాయి. వీరు ఎప్పటికప్పుడు రికార్డులు నిర్వహిస్తారు. నామినేషన్ నుంచి ఎన్నికలు ముగిసేలోగా మూడుసార్లు తమ వద్ద ఉన్న వివరాలతో అభ్యర్థులు చూపిన వ్యయ వివరాలతో సరిపోల్చి చూస్తారు. అభ్యర్థులు వ్యయం తక్కువ చూపిస్తే తమ వద్ద ఉన్న ఆధారాలను వారికి చూపించి సరిచేయిస్తారు. ఎన్నికల ఫలితాలు వెల్లడించిన నాటి నుంచి నెలరోజుల్లోగా అభ్యర్థులు తమ పూర్తి ఖర్చుల వివరాలు, వాటి బిల్లులను అందించాలి. పరిమితికి మించి ఖర్చు చేసినా, బిల్లులు సక్రమంగా చూపించపోయినా వారికి చిక్కులు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. పరిమితికి మించి ఎన్నికల వ్యయం దాటితే అభ్యర్థులకు చిక్కులు తప్పవని హెచ్చరికలు ఉన్నా అభ్యర్థులు మాత్రం ఇవేమీ పట్టించుకోవట్లేదు. ఎన్నికల సంఘం ఆదేశాలను సైతం ధిక్కరించి ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు విన్పిస్తున్నాయి.

## రాజమండ్రిని 'విశ్వ నగరం' అయ్యే వరకూ విశ్రమించను..

**-కాశీ తరహాలో గోదావరి ఘాట్లను కలిపి అభివృద్ధి చేస్తా**
**-సిటీ ఎమ్మెల్యేగా గెలిచేందుకు ఆశీర్వదించండి**
**-నగరంలోని వార్డు పర్యటనలో రాజమండ్రి ఎంపీ భరత్..**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : చారిత్రక** నగరం రాజమండ్రిని ఆధ్యాత్మిక నగరంగా, పర్యాటక కేంద్రంగా.. దేశంలోనే అత్యద్భుత నగరంగా తీర్చిదిద్దుతానని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ నగర వాసులకు మాటిచ్చారు. గురువారం స్థానిక 9,1,50 వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత 9వ వార్డు బర్మా కాలనీ 1వ వీధిలోను, అటు తర్వాత 1వ వార్డు లాలా చెరువు సాయి దుర్గా నగర్ 2వ వీధిలోను, 50వ వార్డు లాలా చెరువు సెంటర్ వైఎస్సార్ విగ్రహం వద్ద నుండి గడప గడపకూ.. కార్యక్రమంలో ఎంపీ భరత్ పాల్గొన్నారు. ఆయా వార్డులలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి, ఎంతమందికి సంక్షేమ పథకాలు అందజేసిందీ వివరించారు. జగనన్న సమర్ధవంతంగా ప్రజలకు సంక్షేమ పాలన అందజేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి సంక్షేమ పాలన అందలేదని, ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న మాత్రమే ఎంతో సమర్ధవంతంగా అమలుచేసి ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని చెప్పారు. గతంలో టీడీపీ చంద్రబాబు పార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకోవడం తప్పిస్తే సీఎంగా 14 సంవత్సరాలలో ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ చేసిందేమీ లేదన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి, తమ ఖజానాలను నింపుకున్న ఇటువంటి స్వార్థ రాజకీయ నేతలు ఈ రాష్ట్రానికి అవసరం లేదన్నారు. చంద్రబాబు వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, పైగా అభివృద్ధి తీవ్రంగా కుంటుపడిందని ఆరోపించారు. తెలంగాణాలో నివాసం ఉంటూ ఏపీలో రాజకీయ వ్యాపారాలు చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని ఎంపీ భరత్ పిలుపునిచ్చారు. జగన్ వల్లే ప్రజలకు సమర్ధవంతమైన పాలన అదుతుందన్నారు. నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. ఓట్ల కోసం ప్రజల వద్దకు వచ్చి అరచేతిలో వైకుంఠం చూపే టీడీపీ నేతల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. రాజమండ్రి సిటీ సిటింగ్ ఎమ్మెల్యే ఈ అయిదేళ్ళలో ఏమి చేశారో అడగండన్నారు. ప్రజాప్రతినిధిగా ఆమెను ఎన్నుకుంటే..ఎమ్మెల్యే అయిన తరువాత హైదరాబాదులో మకాం పెడితే మిమ్మల్ని, మీ సమస్యలను పట్టించుకున్నది ఎంపీగా నేను అన్నారు. కరోనా సమయంలో అన్ని విధాలా ఆదుకున్నది నేను అన్నారు. మా ఎమ్మెల్యే కనబడటం లేదని నా దగ్గరకొచ్చిన మీ కష్టనష్టాలలో ఆదుకున్నది నేను అన్నారు. ఎంపీగా మీరు నన్ను గెలిపించారు కాబట్టి అన్ని విధాలా సహాయపడ్డా..ఇప్పుడు ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే నిరంతరం మీతోనే, మీ మధ్యనే జీవిస్తానని ఎంపీ భరత్ మాటిచ్చారు. ఎన్నికల వరకే పార్టీలు కానీ, ఆ తరువాత పార్టీ రహితంగా ప్రజలందరికీ సేవలందిస్తానని, అది నా బాధ్యత కర్తవ్యమని అన్నారు. గత ఎన్నికలలో చంద్రబాబు ఎన్నో హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. జగనన్న ఎన్నికలలో సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనివి కూడా చేసి ప్రజారంజక పాలన అందించారని తెలిపారు. జగనన్న మాటిచ్చాడంటే చేసి తీరతాడనే నమ్మకం ప్రతీ ఒక్కరిలోనూ ఉందని, అటువంటి మంచి మనసున్న నేత, మంచి ప్రభుత్వాన్ని పది కాలాలపాటు కాపాడుకోవాల్సిన బాధ్యత, అవసరం ప్రజలందరిపైనా ఉందని ఎంపీ భరత్ విజ్ఞప్తి చేశారు. సిటీ ఎమ్మెల్యేగా తనని గెలిపిస్తే రాజమండ్రి గోదావరి ఘాట్లను కాశీ తరహాలో ఏకం చేస్తానని, అదే విధంగా హైదరాబాదు టాంక్ బండ్ తరహాలో రాజమండ్రి గోదావరి బండ్ ను అభివృద్ధి చేసి నగర రూపు రేఖలు పూర్తిగా మారుస్తానని ఎంపీ భరత్ మాటిచ్చారు.

## ఎన్నికల ఏర్పాట్లును పరిశీలించిన ప్రత్యేకాధికారి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలనాధికారి రాజేష్ జోగ్‌పాల్ గురువారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిటి, విఎస్‌టి బృందాల కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్వో జె.సీతారామారావు ఇప్పటివరకు పూర్తి అయిన ఎన్నికల ఏర్పాట్లు గురించి ఎన్నికల పరిశీలనాధికారికి వివరించడం జరిగింది. ఎఫ్.ఎస్.టి. టీమ్స్ ఇప్పటివరకు ఎంత దూరం వరకు వెళుతున్నారు, విఎస్‌టి టీమ్స్ ఎంత టైమ్ వీడియోగ్రాఫ్ చేస్తున్నారు, ఎస్ఎస్‌టి టీమ్స్ చెక్‌పోస్ట్ వివరాలు, వివిటి టీమ్స్ వివరాలను పరిశీలనాధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి కె.లతాకుమారి, పలువురు ఎలక్షన్ సిబ్బంది ఉన్నారు.

## ప్రపంచ మలేరియా డే

**– బెల్లంపూడిలో అవగాహన కార్యక్రమం**



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** బెల్లంపూడి గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాలలో హెల్త్ సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి సంక్రమణ ,నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటి చుట్టూ,ప్రజలు సంచరించే ప్రాంతాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా,దోమల లార్వా వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమలు నివారణకు ప్రజలందరూ సంయుక్తంగా కృషి చేయాలని వైద్య,అరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్. హెచ్.పి చిర్రా కాంతిర్మయి, ఎ.ఎన్.ఎం.కత్తుల ఉమా దేవి, ఆశా వర్కర్స్ జంగా బేబి, నూక పేయ్యి నాగమణి, సరెల్ల భారతి పాల్గొన్నారు.

## టేకు బాకలో ఇంటింటి ప్రచారం ప్రారంభించిన ఎన్డీఏ కూటమి



కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలం టేకుబక గ్రామంలో గురువారం నాడు తే తేలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కూటమి అభ్యర్థుల గెలుపు కోసం డోర్ క్యాంపియన్ లో సంక్షేమ పథకాలను గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వం రాగానే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు బిజెపి నాయకులు కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల రామారావు , పాయ వెంకయ్య తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బారపాటి ప్రకాష్ రావు ఐ టిడిపి మీడియా కోఆర్డినేటర్ షేక్ రసూల్ మాజీ మండల అధ్యక్షుడు గణేష్ల ప్రేమ్చంద్ బిజెపి మండల అధ్యక్షులు కరక పవన్ , నోముల సత్యనారాయణ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు పట్టు భాస్కరరావు కర్రీ సుదర్శన్ రావు సర్పంచ్ లక్ష్మి వెల్లంకి వెంకన్న , వెంకటరత్నం, వెంకన్న, భవాని శంకర్, షరీఫ్, బుచ్చిరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి కొత్తపేట మండలం బిళ్లకుర్రుకు చెందిన చావలి వల్లి వెంకటరామయ్య రూ.1,00,116 లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం- ఇఇ ప్రభాకర్



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 33/11 పెద్దాపురం సబ్ స్టేషన్ నుంచి వచ్చే అన్ని ఫీడర్లలో గల ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని ఏపిఈపిడిసిఎల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని వీటిలో ఎన్‌టిఆర్ అపార్ట్‌మెంట్స్, నవోదయ స్కూల్ ఏరియా, గణేష్ కాలనీ, సత్తిరెడ్డిపేట, దర్గాపేట, పాత పెద్దాపురం, పాశిల వీధి, కాకర్ల వారి వీధి, గోలివారి వీధి, మెయిన్‌రోడ్, మరిడమ్మ టెంపుల్ వీధి, తాడితోట, కుమ్మర వీధి, పద్మనాభ కాలనీ, మిరపకాయల వీధి, నవోదయ ఫీడర్‌పై గల పరిశ్రమలు, కట్టమూరు, జె.తిమ్మాపురం, భాస్కర కాలనీ, బంగారమ్మ గుడివీధి, వీరయ్యమ్మపేట, ఆర్.బి.పట్నం రోడ్, సువ్వులగుంట వీధి, పాత ఆసుపత్రి వీధి, మంగళవారపుపేట, గౌరీకోనేరు కాలనీ, అంకయ్యపేట, సుబ్బయ్యపేట, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని ఇఇ ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించవలసినదిగా ఆయన తెలిపారు.

## 27 నామినేషన్లు స్వీకరణ - ఆర్వో



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 39 నియోజకవర్గానికి సంబంధించి 27 నామినేషన్లు వచ్చినట్లు పెద్దాపురం ఆర్వో ఆర్.సీతారామారావు ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణలో భాగంగా 27 నామినేషన్లు ఆర్వో కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు.

# హనుమత్ ప్రార్ధనతో సకల అభీష్టాలు నెరవేరుతాయి

**– పండిత విజయ సింహాచార్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంజనేయస్వామివారిని నిష్కామ కర్మలతో సేవించిన యడల అన్నిటిని మనం పొందగలమని రాజమండ్రి ఉత్తరాది మఠాధికారి సుధా పండితులు విజయ సింహాచార్ అన్నారు. స్థానిక రామారావుపేట మధ్వ సభలో హనుమత్ జయంతి సందర్భంగా నిర్వహించిన అధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. హనుమ ంతుల వారి యొక్క విశేషాలు మహిమ రాముని పట్ల ఉన్న భక్తి వంటి అనేక విషయాలలో విజయ సింహాచార్ అద్భుతమైన రీతిలో ఆధ్యాత్మిక ప్రవచన చేశారు. భక్తులందరికీ విశేషమైన అలౌకిక ఆనందాన్ని పొందారు. నిత్యము ఆంజనేయస్వామి భగవంతుని ప్రార్థిస్తూ ఉంటారని నేటికీ కిమ్ పురుష ఖండములో తపస్సు చేస్తూ ఉంటారని పురాణాల ద్వారా ప్రస్తావించిన విషయాలను వివరించారు. వాయుమూర్తినే నిష్కామ కర్మలతో ప్రార్థించిన యెడల మన కార్యక్రమాలన్నీ విజయవంతంగా నెరవేరుతా యన్నారు. శ్రీరామ చంద్రుని పట్ల ఆంజనేయస్వామికి ఉన్న అపారభక్తిని ప్రస్తావిస్తూ ఏనాడు ఆయన స్మరణ లేనిదే ఉండేవారు కాదని చెప్పారు. ఆయన మూడవ అవతారమైన మధ్వాచార్యుల విశేషాలను కూడా వివరిస్తూ జ్ఞాన భక్తి వైరాగ్యములలో వీరికి మించిన వారు ఎవరు లేరని అనేక ఉదా హరణ చెప్పారు. రామాయణంలోని ముఖ్యమైన అంశాలను చెబుతూ రావణుడి ముందు దూతగా పరిచయం చేసుకున్నారే తప్ప తన శక్తి సామర్థ్యాలను ఏమాత్రం ప్రస్తావిం చలేదని అన్నారు. భగవంతుని పట్ల భక్తి భావాన్ని ఏ విధంగా అనుసరించాలో చేసి చూపించిన ఆంజనేయ స్వామివారని కొనియా డారు. హంస నామక పరమాత్మునితో సదా ఉండే వాయుమూర్తి వారిని మనం నిత్యము మన దేహంలోనే దర్శించుకోవచ్చని సూర్యోదయం మొదలు మరుసటి రోజు సూర్యోదయం వరకు హంస నామక పరమాత్మ జపం చేస్తూ మన దేహేంద్రియాలకు శక్తిని అందిస్తున్న మహానుభావుడని వాయు మూర్తి వారిని ప్రస్తావించారు. హరి సర్వోత్తమ వాయుజీవోత్తమ విషయాన్ని వివరిస్తూ అందరిలో మరియు దేవతలలో ఉత్తమమైన వ్యక్తిగా వాయుమూర్తి వారిని ప్రస్తావించారు. మధ్వ మతానికి ఈ విషయం అత్యంత ప్రధానంగా పేర్కొన్నారు.మధ్వ సభ కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్రస్వామి, కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు, సంయుక్త ఆధ్వర్యంలో విజయ సింహాచార్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాడూరి రంగారావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పరశురామ్, కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు, టంకశాల సత్యనారాయణమూర్తి, ప్రముఖ సంగీత విద్వాంసులు పాంద్రంగి రాధాకృష్ణ, ప్రముఖ సంస్కృత అధ్యాపకురాలు డాక్టర్ పాంద్రంగి రమాదేవి, పరశు రామాచార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంఛార్జి బాచినేని మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన సతీమణి తోటపల్లి ఎంపీటీసీ బాచినేని శ్రీదేవి మరియు వారి మామ చంద్రు రాధాకృష్ణ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం వారి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిలారి వెంకన్న మరియు అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ మరియు ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఎటపాక మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మారాసు గంగాధర్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య, బీజేపీ జిల్లా నాయకులు బొల్లా ప్రసాద్, సీనియర్ నాయకులు ఏపూరీ వెంకన్న, దుద్దుకూర సతీష్, వెంకన్న, కొట్టే బాబు, ప్రసాద్, మల్లికార్జున్ తదితరుల సమక్షంలో గురువారం రిబ్బన్ కట్ చేసి ఉచిత చల్లని మంచినీరు ప్రజల కోసం ఏర్పాటు చేయడం జరిగింది.

## కాకినాడ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్ధిగా చినబాబు నామినేషన్

**– అవినీతి, గంజాయిని నిర్మూలిస్తా**
**– బిసిలంతా మావైపే**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటి నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా అనుసూరి చినబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా చినబాబు మీడియాతో మాట్లా డుతూ కాకినాడలో అవినీతి, రౌడీయిజం, గంజాయి విపరీతంగా పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి నిర్మూలనకు అందరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. బిసిలంతా తనవైపు ఉన్నారని, తన గెలుపు ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ, టీవీ నటుడు బాలాజీ, బద్రీనాథ్, వాడకట్టు శ్రీనివాస్, ఆకుల సత్యనారాయణ, చరణ్ చైతన్య పాల్గొన్నారు. అనంతరం ప్రచారం ముమ్మరంగా సాగింది.

## ఓటు ప్రాముఖ్యతను గుర్తించండి

**– ఓటర్లకు ఆర్వో వెంకటరావు సూచన**
**– రాజాట్యాంక్‌లో సెల్ఫీ పాయింట్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరూ ఓటు ప్రాధాన్య తను గుర్తించాలని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు సూచించారు. స్థానిక రాజాట్యాంక్ పార్కులో ఓటు విలువను తెలియజెప్పడం, ఓటు వేయాల్సిన ఆవశ్యకతను వివరించడం లక్ష్యంగా ' సెల్ఫీ పాయింట్' ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిఫేషన్ (స్వీప్)లో భాగంగా ఇది ఏర్పాటైంది. ఈ సందర్భంగా అహ్లాదం కోసం,వాకింగ్ కోసం వచ్చిన ఓటర్లకు ఆర్వో వెంకటరావు అవగా హన కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు వేద్దా మనే నినాదంతో ఏర్పాటైన ఈ సెల్ఫీపాయింట్ వద్దకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా ఆర్వో వెంకట రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగిం చుకోవా లన్నదే ఎన్నికల కమిషన్ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రధానంగా యువ ఓటర్లు చైతన్యవంతులై ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకూడదని, ప్రతీ ఒక్కరు విధిగా ఓటు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి.వెంకటరావు,ఈఈ మాధవి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన చూసి ఓటేయండి

**– ఎంపీ గొల్ల బాబురావు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ తమ ఓట్లను ఫ్యాను గుర్తుకే వేయాలని ఎంపీ రాజ్యసభ సభ్యుడుగొల్ల బాబురావు పిలుపు నిచ్చారు. అల్లవరం మండలం డి.రావులపాలెంలో గురువారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మంత్రి పినిపే విశ్వరూప్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి విశ్వరూప్ తో కలిసి ఎంపీ బాబురావు, అమలాపురం నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు లు పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తున్న విశ్వరూప్ ను పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న రాపాక వరప్రసాద రావును అధిక మెజార్టీతో గెలిపించి అమలాపురం నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నవరత్నాలు వంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ప్రజలకు మరింత మేలు జరగాలన్నా మరోసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సిఎం చేసుకోవాలని కోరారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను నమ్మవద్ద న్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్ సిపి ప్రభుత్వం లోనే సాధ్యమైందన్నారు. మళ్లీ సిఎం గా జగనన్నను గెలిపించుకోవాలని వారు కోరారు.

## భారీ జన సందోహంతో వైసీపీ ఎంపీ అభ్యర్ధి సునీల్ నామినేషన్

**– హాజరైన ద్వారంపూడి, కన్నబాబు, వంగా గీత**





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** భారీ జనసందోహంతో కాకినాడ పార్లమెంట్ వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ తమ నామినేషను దాఖలు చేశారు. గురువారం ఉదయం కాకినాడ ఆనందభారతి వద్దకు చేరుకొని అక్కడినుంచి భారీ ర్యాలీతో మెయిన్ రోడ్, బాలాజీ చెరువు సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు చేరుకొని తమ నామినేషన్ను దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి భారీ ఎత్తున జన సమీకరణంతో ర్యాలీ నిర్వహించారు. సునీల్ నిర్వహిస్తున్న ర్యాలీ వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసి తిరిగి వచ్చి విలేకరులతో మాట్లాడారు.సందర్భంగా సునీల్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని సమస్యలపై తనకు దృష్టి ఉందని చెప్పారు. నాలుగు పర్యాయాలుగా కాకినాడ పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తనను విమర్శించిన జనసేనాని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండించారు. పవన్ మాదిరిగా తాను నియోజకవర్గంలను మార్చుకోలేదని ఈ నాలుగు పర్యాయాల నుండి కాకినాడ ఎంపీ స్థానం తరుపున పోటీ చేస్తున్నానని చెప్పారు. పవన్ ఈ విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. సునీల్ వెంట కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ వంగా గీత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు వైకాపా నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా వైసిపి అభ్యర్ధి విప్పర్తి ఎన్నికల ప్రచారం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధి వాలకరగరువు, తొండవరం, నందంపూడి గ్రామాల్లో వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ అధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి వేణుగోపాలరావుకు అడుగడుగునా పూలతో స్వాగతం పట్టారు. సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతాయని ప్రజలు నమ్ముతున్నారని వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం ను చేయాలని పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్సీపీ పాలనపై ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, అమలాపురం ఎంపీ అభ్యర్థిగా రాపాక వరప్రసాద్ లను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని వేణుగోపాలరావు కోరారు.

మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నేలపూడి స్టాలిన్ బాబు, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్ లు, ఎమ్మెల్యే అభ్యర్థి వేణుగోపాలరావును, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సర్పంచ్ పితాని మంగాదేవి, కొర్లపాటి కోటబాబు.

వెన్నపు రాంబాబు, వాకపల్లి శ్రీనివాస్, కాండ్రేగుల నాగబాబు, మద్దింశెట్టి పుల్లయ్యనాయుడు, గోగి శ్రీరామమూర్తి, కుడుపూడి సత్తిబాబు, కేతా రాజు, మద్దింశెట్టి మల్లిబాబు, పితాని వీరాస్వామి, గోసంగి కుమారస్వామి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే చంద్రబాబుని ముఖ్యమంత్రి చెయ్యాలి...



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం ధవలేశ్వరం గ్రామంలోని టౌన్ ప్రెసిడెంట్ పండూరి అప్పారావు ఆధ్వర్యంలో ఎర్ర కొండ పై రాజమండ్రి రూరల్ నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి కుమార్తె కంఠమనేని శిరీష ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు జరిగే మేలు ఆయన వివరించారు.

ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాలని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమ పథంలో ముందుకు దూసుకుపోతుందని విచిత్ర, వికృతి చేష్టలతో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని యువతకి ఉపాధి ఉద్యోగాలు లేక,మహిళలకు రక్షణ లేక, చేనేత వృత్తిదారులకు,భవన కార్మికులకి,ఆటో కార్మికులకు, నిరుపేదలకు,బడుగు బలహీన వర్గాల వారికి జగన్మోహన్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని గోరంట్ల మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమంలో కాదు సంక్షోభంలో ఉందని వైకాపా నాయకుల ఆగడాలు రోజురోజుకు మరింత ఎక్కువ అవుతున్నాయని, రౌడీయిజంతో,హత్య రాజకీయాలతో,రాజకీయం చేసే జగన్ రెడ్డి ఇప్పుడు సానుభూతితో ప్రజలను నమ్మించేందుకు సిద్ధమవుతున్నారని ప్రజలు వారి కపటం మోసాన్ని నమ్మేస్థితిలో లేరని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ,టిడిపి జనసేన బిజెపి కూటమితోని అభివృద్ధి సంక్షేమం సాధ్యమని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కూటం అభ్యర్థులని గెలిపించాలని గోరంట్ల కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి యర్ర వేణు గోపాల్ రాయుడు, ఆళ్ల ఆనందరావు, పిన్నింటి ఏకబాబు,తలారి మూర్తి,వర్రే రాజేష్, యర్రమోతు ధర్మరాజు, జనసేన నాయకులు దూది సాయి, యడ్ల వెంకటేష్, వాన నారాయణ, పిల్లి శ్రీను, ఆవాల శివ, పుట్టి శ్రీను, నీలి కోటేశ్వరరావు, పల్లా రామస్వామి,సవాడ శ్రీనివాస్ రెడ్డి,కరణం రామారావు,బత్తిన ఏడుకొండలు,యల్లాపు పాండురంగరావు,ఇల్లా రాంబాబు,దాలిపర్తి వేమన,దొడ్డి బాబ్జి,పుక్కళ్ళ రాజు,రొంపిచర్ల ఆంటోనీ దాస్ ముచ్చి నాని,బొక్క శ్రీను,భీమారశెట్టి రమేష్, పలివెల సత్యనారాయణ,బీజేపీ నాయకులు ఒంటెద్దు స్వామి, గుర్రాల వెంకట్రావు,పిల్లా తనూజ,లక్ష్మీ ప్రసన్న, నాళ్ళ రమేష్,పసలపూడి పాపారావు, పోరోజు మాణిక్యలరావు, గానగల సింహాద్రి,కొత్తూరి దుర్గారావు,బొబ్బలి రామకృష్ణ,బొక్క భగవాన్,చోళ్ళ వెంకటేష్,ఆళ్ల విఠల్,గుళ్ళ క్రాంతి కుమార్,కొనడా సత్తిబాబు,భవాని ప్రసాద్,దాసరి చిన్న రమణ,కింతాడ శివ శంకర్,దాసరి సాగర్,పరమల్ల శివ కృష్ణ,పిట్టల నాగేశ్వరావు,మద్ద మణి, సియాద్రి నూక రత్నం,పరమల్ల సింహచలం,కోటిపల్లి అమ్ములు, పేట వీరలక్ష్మి,బొమ్మిడి శ్రీదేవి, పెంటా కుమారి, సాంబారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనతో జనం విసిగిపోయారు

**– చంద్రబాబు నాయకత్వం కోసం ప్రజలు ఎదురు చూపు**
**– 38వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడి పాలన కోసం ఎదురు చూస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ అన్నారు. స్థానిక 38వ డివిజన్‌లో బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, అనుశ్రీ మాట్లాడుతూ ఐదేళ్ల సైకో జగన్ పాలనతో విసిగి వేసారిన ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి తన కుటుంబంలోనే నెగ్గలేక, చెల్లెళ్లు అడిగే ప్రశ్నలకు బదులివ్వలేక నీళ్లు నములుతున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీకి ఓటేస్తే విధ్వంసమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. వైసీపి పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టీడీపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సుందరీకరణకు, అభివృద్ధికి తేడా తెలియని మార్గాని భరత్ రామ్ వంటి వారు రాజకీయాలకు పనికిరానని, ప్రజా ప్రతినిధులుగా అస్సలు పనికిరారన్నారు. అటువంటి తప్పులు తాము చేయమని, అసల్కెన అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి విజయం చేకూర్చి అభివృద్ధికి పునాదులు వేయాలని, దాని ద్వారా ప్రజా సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవిన సోమశేఖర్, చిట్టాబత్తిన గాంధీ, నిమిషకవి వెంకటేష్, రమణమూర్తి, వీరబాబు, ప్రసాద్, ఎస్కె భాను, భాస్కరమ్మ, చంటి, వరలక్ష్మి, అమ్మాజీ, సింహా గణేష్, వై సూర్యచంద్రరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ మలేరియా దినోత్సవం





కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము నందు గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించడము జరిగినది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మలేరియా నిర్మూలనపై "సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని మరింత ఉధృతం చేద్దాం" అనే నినాదాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని పిహెచ్‌సి, యుపిహెచ్‌సి పరిధిలో వైద్యాధికారుల ద్వారా వివిధ శాఖల మరియు వైద్య సిబ్బంది సమన్వయముతో అవగాహనా కార్యక్రములను ప్రజలను చైతన్య పరిచేలా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహ నాయక్ మాట్లాడుతూ 2027 నాటికి స్థానికంగా మలేరియా వ్యాప్తి లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్ట వలసినదిగా వివిధ శాఖల సమన్వయంతో కృషి చేయాలనీ వైద్య సిబ్బందికి సూచించారు. తద్వారా 2030 నాటికీ ప్రపంచ వ్యాప్తంగా మలేరియా నిర్మూలన జరుగుటకు దోహదపడుతుందని వైద్య సిబ్బందికి సూచించారు.

జిల్లా లెప్రసీ మరియు ఇంచార్జి జోనల్ మలేరియా అధికారి జోన్-2, డా.ఆర్.రమేష్ మాట్లాడుతూ మలేరియా నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకొని పూర్తి చికిత్స జరిగేటట్టు భాధ్యత వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా మలేరియా అధికారి ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ దోమలు వృద్ధిచెందే అవాసాలను గుర్తించి తగిన నివారణా చర్యలు చేపట్టాలని మరియు ఫ్రైడే డ్రై డే కార్యకామమును సమర్ధవంతముగా నిర్వహించి దోమ ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టుటకు తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమములో డిఐవో డా.రత్నకుమార్, డిఈఎంవో ప్రసాదరాజు, ఎంవో ఎఫ్ఆర్‌టిసి డా.ఐ.సాయి రోహిత, డిప్యూటీ డిఈఎంవో సూర్యచంద్రరావు మరియు కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## పాముకాటుకు వ్యక్తి మృతి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఆరుబయట ఉన్న ఒక వ్యక్తిని పొడపాము కాటు వేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాచవరం భరత్‌నగర్ కు చెందిన యలమంచిలి బాలయ్య (59) తన ఇంటి వద్ద ఆరుబయట ఉండగా పొడపాము కాటు వేసింది. దాంతో బాలయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోవడంతో 108కి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ వచ్చేలోగా బాలయ్య మృతి చెందాడని బంధువులు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

## పరమట శ్యామ్ కుమార్ నామినేషన్ దాఖలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ సమనస గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ స్థానిక అర్‌డిఓ కార్యాలయం నందు నామినేషన్ దాఖలు చేశారు.

తన స్వగ్రామం సమనస నుండి వేల మంది అభిమానుల సమక్షంలో బారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా భారీగా అభిమనులు తరలి వచ్చి మద్దతు తెలిపారు. ఆయన గతంలో సమనస గ్రామంలో టిడిపి సర్పంచ్ గా విజయం సాధించి వున్నారు.

# వివాదాస్పదంగా ఎండిఓ వ్యాఖ్యలు

- ఉద్యోగ సంఘాలు మండిపాటు
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుకు సిద్ధం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో ఉండగా మరణిస్తే నిబంధనల ప్రకారం వారి సంతానానికి ఉద్యోగాలు ఇవ్వడం వారి హక్కు. అయితే ఇలా ఉద్యోగాలు పొందినవారిని ఓ అధికారి చులకన చేసి మాట్లాడడంతో ఇప్పుడు ఇది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. సదరు అధికారిపై చర్యలు తీసుకోకపోతే ఎన్నికల విధులు సైతం బహిష్కరిస్తామని ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

వివరాలు పరిశీలిస్తే.. కాకినాడ రూరల్ రిటర్నింగ్ అధికారిగా ఉన్న కాకినాడ ఆర్డిఓ ఇటీవల ఓ మండలంలో పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులతో సమావేశం అయ్యారు ఆ సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను దృష్టిలో పెట్టుకుని పంచాయితీ వాటర్ ట్యాంకులపై ఉన్న రంగులు మార్చాలని సూచించారు. అయితే అది తమ పరిధిలో లేదు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చూసుకోవాలి. అలాగే రంగులు మార్చడానికి లక్షల రూపాయలు కావాలని కార్యదర్శులు బదులిచ్చారు. ఈ నేపథ్యంలో ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఓ ఉద్యోగిని సస్పెండ్ చేస్తానని హెచ్చరించడం వివాదాస్పదమైంది. ఏ కారణంతో సస్పెండ్ చేస్తారంటూ స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు కూడా సదరు ఆర్డిఓను




నిలదీసారు. ఈ వివాదం సద్దుమణిగింది. అయితే అక్కడే ఉన్న కరప ఎండిఓ కొంకి అప్పారావు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఉద్యోగ సంఘాల ఆందోళనకు శ్రీకారం చుడుతున్నాయి. అమ్మో బాబో చనిపోతే వచ్చిన ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. పనిచేయడం రాదా అంటూ ఆయన వ్యాఖ్యానించారని ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నాడ నరసింహారావుతో కార్యదర్శులు సమావేసమయ్యారు. దీనిపై చర్చించారు. కేవలం కార్యదర్శులే కాదు. అన్ని ప్రభుత్వ శాఖలలో కూడా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరణించినవారి సంతానానికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఉద్యోగాలు కేటాయిస్తారు. అలాని అర్హత లేకుండా ఇవ్వరు. వారి విద్యార్హత ఆధారంగా ఉద్యోగాలు ఇస్తారు. నేరుగా ఉద్యోగాలకు ఎంపికైనవారికిందే వీరు లెక్క. మరణించిన ఉద్యోగి హెూదా వారి సంతానానికి ఉన్న విద్యార్హతలు ఆధారంగా వివిధ శాఖలలో ఈ ఉద్యోగాలు కల్పిస్తారు. వారు నూటికి నూరు శాతం ప్రభుత్వ ఉద్యోగుల కింద లెక్క. అయితే ఇవేమీ తెలియని విధంగా చిన్నచూపు చూస్తూ మాట్లాడిన ఎండిఓ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఇప్పుడు అన్ని ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, ఎన్జీవో సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నాము. చర్యలు తీసుకోని పక్షంలో విధులు బహిష్కరిస్తామంటూ కార్యదర్శిలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దీనిపై జిల్లా అధ్యక్షులు నరసింహారావు మాట్లాడుతూ ఎండిఓ గౌరవప్రదంగా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఎండిఓ కార్యదర్శులతో సమావేశమై ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటారా లేక అన్ని ఉద్యోగ సంఘాలు ఆందోళనకు దిగుతాయా అన్న చర్చ జరుగుతోంది. మొత్తం మీద మండల అధికారి చేసిన వ్యాఖ్యలు ఎన్నికల సమయంలో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసే విధంగా మారాయని అధికార పార్టీ నాయకులు పోతున్నారు.

## ప్రధానమంత్రి జీవన జ్యోతి లబ్ధిదారులకు నగదు పంపిణీ చేసిన వికాస్ బ్యాంక్ మేనేజర్

**కూనవరం, మేజర్ న్యూస్ :** గత సంవత్సరం చినార్కూర్ కు సంబంధించిన బంధం శ్రీనివాస్ ప్రధానమంత్రి జీవన జ్యోతి ఫధకంలో చేరి వున్నారు, గత ఫిబ్రవరి నెలలో చనిపోయారు, అలాగే గడ్డం కన్నమ్మ భగవాన్ పురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా ఇదే ఫధకంలో చేరి ఫిబ్రవరి నెలలో చనిపోయారు. ఈ ఇద్దరికి ఈ నెలలో ఇన్స్యూరెన్స్ అమౌంట్ వచ్చింది ఈ అమౌంట్ నీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవిబీ మేనేజర్ శోభా, క్యాషియర్ బలరాం ఐ రిస్క్ మేనేజర్ రవి కుమార్, బ్యాంకు మిత్రా లక్ష్మి తదితిరులు పాల్గొన్నారు.

## తీరగ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తా

- టీడీపీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ముమ్మిడివరం నియోజకవర్గంలోని తీరగ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా సరిపడా తాగునీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో గెలిచిన వెంటనే తీరగ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాట్ల సబ్బరాజు (బుచ్చిబాబు) హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాట్రేనికోన మండల పరిధిలోని పెనుమళ్ల, ఉప్పూడి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు, ఉమ్మడి కూటమి అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఇద్దరు అభ్యర్థుల వెంట అధిక సంఖ్యలో మూడు పార్టీల నాయకులు వచ్చి గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో అనేక తీరగ్రామాల్లో చాలా సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, గడచిన అయిదేళ్ల కాలంలో తీరగ్రామాలు చాలా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న అయిదేళ్ల కాలంలో తీరగ్రామాలకు తాగునీటి సదుపాయాన్ని సమకూర్చగలిగానని, మరిన్ని శివారు ప్రాంతాల్లో చాలా వరకు అనేక సమస్యలున్నాయని, వాటిని తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తీరగ్రామాల్లో సీసీ రోడ్లు, వంతెనలు కూడా నిర్మించేందుకు కృషిచేస్తానన్నారు. వైసీపీ అరాచక పాలనపోయి అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం మే 13న జరగబోయే ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుపై ఓటువేసి తనను, పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

నాన్న స్ఫూర్తి తో అభివృద్ధి చేస్తా

కోనసీమ ప్రాంత అభివృద్ధికి స్వర్గీయ బాలయోగి చేసిక కృషి అనిర్వచనీయమని, ఆయన తనయునిగా ఆయన సంకల్పంతో కోనసీమ అభివృద్ధికి తనవంతు పాటుపడతానని అమలాపురం పార్లమెంటు ఉమ్మడి కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్ అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజుతో కలిసి ముమ్మిడివరం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానన్నారు. తీరగ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి ఇరువురం ఒకే తాటిపై నిలిచి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తనిఖీల పేరుతో మహిళ వద్ద 10 వేలు చోరీ



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ పరిధిలో ఒక మహిళ వద్ద తనిఖీలు పేరుతో పోలీసులమంటూ ఘరానా దొంగ పదివేల రూపాయలు చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గొల్లప్రోలు పట్టణ పరిధి ఎస్సీ కాలనీ చెందిన ముప్పిడి అప్పలకొండ గొల్లప్రోలు-చేబ్రోలు జాతీయ రహదారి పక్కన బస గాంధీ పెట్రోల్ బంకు సమీపంలో కిరాణా బడ్డీ ఏర్పాటు తీసుకొని జీవనం సాగిస్తుంది. గడచిన మంగళవారం రాత్రి షాపు మూసివేసిన అనంతరం తెలిసినవారి మోటార్ సైకిల్ పై ఇంటికి వెళుతుండగా చేందుర్తి జంక్షన్ సమీపంలో ఖాకీ బట్టలు ధరించి హెల్మెట్‌లో ఉన్న ఒక గుర్తుతెలియని వ్యక్తి అప్పలకొండ ప్రయాణిస్తున్న బండిని ఆపి తాను పోలీస్‌నని ఎన్నికల విధుల్లో భాగంగా నగదు ఇతర ప్రాంతాలకు తరలించకుండా అందర్నీ చెక్ చేస్తున్నామని తెలిపి అప్పలకొండ సంచిలో ఉన్న కిరణా షాప్ అమ్మకం సొమ్ము 10 వేల రూపాయలు తీసుకున్నాడు. ఎలక్షన్ టైంలో సొమ్ములు ఎక్కడికి తీసుకెళు న్నావంటూ దబాయించాడు.

ఎలక్షన్ టైంలో నగదు తీసుకుని ఎక్కడికి వెళ్ళకూడదని మీకులాగే సొమ్ము దొరికినవారు చెక్‌పోస్ట్ వద్ద చాలామంది ఉన్నారని అక్కడికి వచ్చి అధికారుల సమక్షంలో మీ డబ్బులు తీసుకోవాలని తెలిపి స్కూటీపై వేగంగా వెళ్ళిపోయాడు. ఇదంతా నిజం అని భావించిన అప్పలకొండ సొమ్ము కోసం చెక్‌పోస్ట్ వద్దకు వెళ్ళగా అక్కడ పోలీసులు కనిపించకపోవడంతో అవాక్కయ్యింది. దీంతో అక్కడ సిబ్బందిని విచారించగా మార్కెట్ కమిటీ చెక్‌పోస్ట్‌గా తెలిపారు. ఎటువంటి చెక్‌పోస్ట్ పోలీసులు ఏర్పాటు చేయలేదని తెలపడంతో అప్పలకొండ మోసపోయానని గ్రహించి తన కష్టార్జితం దోపిడికి గురవడంపై అప్పలకొండ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తక్షణం పోలీసులు స్పందించి ఇటువంటి మాసాలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. కాగా ఇటీవల పట్టణ, గొల్లప్రోలు మండల పరిధిలో పదుల సంఖ్యలో మోటార్ సైకిళ్లు చోరీకి గురైనట్లు తెలియవచ్చింది. ఎన్నికల నేపథ్యంలో భారీ బహిరంగ సభల్లో జేబు దొంగలు తమ కళను ప్రదర్శిస్తుండడంతో సామాన్యల సొమ్ము దొంగలపాలు అవుతుందన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

## పోలింగ్ వేళ ఏర్పాట్లుపై విధి విధానాలు

- తహశీల్ధార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూజ్ :** సమయం దగ్గర పడుతుంది.ఎన్నికలవేళ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్ స్పష్టం చేశారు. గురువారం,2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని సెక్టోరల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్,తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,దివ్యంగు లకు,వీల్ చైర్,ఓటర్లకు త్రాగునీరు ఏర్పాట్లుతో పాటు,పోలింగ్ సిబ్బంది రవాణా వారికి కావాల్సిన వసతి సౌకర్యాలు(సదుపాయాలు) త్వరితగతిన ఏర్పాట్లుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీచేశారు. పోలింగ్ రోజు పోలైనఓట్లశాతం ప్రతీ రెండుగంటలకు ఒక్కసారి తెలియజేయుటకు,పక్కాగా కమ్యూనికేషన్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఫోన్ సిగ్నల్స్ లేని ప్రాంతాల్లో రన్నర్లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు ప్రత్నిస్తున్నామని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి,ఓటర్లుకు ఇబ్బంది లేకుండా అన్నీ జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## మురికి కూపంగా మారిన మున్సిపాలిటీ... బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ సమస్యల వలయంగా మారిందని తాడేపల్లిగూడెం అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 21,22,23,24 వార్డులలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్రాగునీటి సమస్య,డ్రైనేజీ సమస్య లతో మురికి కూపం గా మారిందన్నారు. సరైన పరిపాలన అందించకుండా కేవలం మున్సిపాలిటీ ని తమ అవినీతి సంపాదనకు కేంద్రంగా మార్చుకున్న కొట్టు సత్యనారాయణను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు. 2014 నుండి 2019 వరకు వందల కోట్లతో మునిసిపాలిటీ ని అభివృద్ధి చేశామని తుది దశకు చేరిన పనులు సైతం నిర్వీర్యం చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసిన ఘనత స్థానిక శాసనసభ్యులకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, రామశెట్టి సురేష్ ,పాలూరి వెంకటేశ్వరరావు, వర్తనపల్లి కాశి, నరసి సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కూటమిలోకి కొనసాగుతున్న చేరికలు

**కలిదిండి, మేజర్‌న్యూస్ :** కలిదిండి మండలంలొ తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మట్టగుంట, కొండంగిగ్రామాలకుచెందినవైయస్సార్ పార్టీనాయకులు పెద్ద ఎత్తున పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కమ్మిల విఠల్ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ చేరిన వారిలో ఎంపీటీసీ పంచాయతీ వార్డు సభ్యులు చేరారు. వైసిపి నాయకులు చేసే విధి విధానాలు వల్ల ఇబ్బందులకు గురికావాల్సివస్తుంది అందువల్లే కూటమిలో చేరేమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైదాని రాధాకృష్ణ, మాజీ డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, పన్నాస వేణుగోపాల్ పంచాయతీ ఉపసర్పంచ్ కోకా తాతయ్య తిరుమాని పాండురంగారావు కొల్లాటి నాగరాజు తిరుమల శెట్టి లక్ష్మణరావు రాజనాల పరుశురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నల్లమిల్లి

- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- ర్యాలీగా వచ్చిన నల్లమిల్లి.. జనసంద్రమైన అనపర్తి..



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురువారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బిజెపి తరఫున నామినేషన్ దాఖలు చేశారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. నల్లమిల్లి స్వగ్రామమైన రామవరం నుండి సుమారు పదివేల మంది కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి మహేంద్రవాడ, పొలమూరు మీదగా అనపర్తి చేరుకున్నారు. ర్యాలీలో అడుగడుగున నల్లమిల్లికి ప్రజల హారతులు పట్టారు. బిజెపి నాయకుడు దగ్గుపాటి వెంకటేశ్వరరావు, కూటమి నేతలతో కలిసి నల్లమిల్లి రిటర్నింగ్ అధికారి యం. మాధురికి తన నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం, కూటమి పెద్దల సూచనల మేరకు, ముఖ్యంగా ప్రజాభిష్టం మేరకు అనపర్తి నియోజకవర్గం నుండి ఉమ్మడి కూటమి తరపున బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని అన్నారు. గత 42 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ వెన్నింటే ఉంటూ, పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకుంటూ నల్లమిల్లి కుటుంబం అంటే తెలుగుదేశం పార్టీ అని అందరూ హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందామని అన్నారు. ఈ విధంగా నామినేషన్ వేయడం చాలా బాధాకరంగా ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, కూటమి పెద్దల సూచనల మేరకు, ప్రజల అభీష్టం మేరకు వైయస్ జగన్మోహన్ రెడ్డిని గద్దింపడమే లక్ష్యంగా ప్రజలకు సుపరిపాలన అందించాలన్న ఉద్దేశంతో కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేసామని ఆయన అన్నారు. అనపర్తి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నేను విజయం సాధించడం తధ్యమని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావడం తధ్యమని అధికారంలోకి వచ్చిన వెంటనే అనపర్తి నియోజకవర్గం పెద్ద సమస్యగా మారిన కెనాల్ రోడ్డు కేంద్ర నిధులతో పూర్తిస్థాయిలో పునర్నిర్మిస్తామని, రైల్వే ప్రయాణికుల ఇబ్బందులు తీర్చేలా అనపర్తిలో జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్టును కూడా సాధిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిధులతో అనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు అంటున్నారు.

## జెఈఈ మెయిన్-2024 ఫలితాలలో రెగ్యులర్ ఇంటర్ విద్యార్థులతోనే

జాతీయస్థాయి ర్యాంకులతో 'ఆదిత్య' ప్రభంజనం



ADITYA JEEMAIN - 2024 TOPPERS LIST

| | |
|---|---|
| ALL INDIA 54th RANK CH. SYAM SAI RAJ | ALL INDIA 59th RANK B.R. RAMA SAHAN |
| ALL INDIA 78th RANK M. VISWAJ | ALL INDIA 80th RANK A.H. SATYA NIHANTH |
| ALL INDIA 89th RANK K. KEERTHI ISHWARYA | ALL INDIA 100th RANK G.J.V. SEETHA RAM |
| ALL INDIA 170th RANK A. CHARAN UMESH | ALL INDIA 233rd RANK MOTEPALLI VISHWAK |
| ALL INDIA 268th RANK V. VAMSI KRISHNA | ALL INDIA 330th RANK T. SAI BHAVYA SRI |


**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఈఈ మెయిన్-2024 ఫలితాలలలో సి.హెచ్.శ్యామ్ సాయిరాజ్ 54 వ ఆలిండియా ర్యాంకు, బి.రఘురామ సహన్ 59 వ ఆలిండియా ర్యాంకు, ఎమ్. విశ్వజ్ 78వ ఆలిండియా ర్యాంకు, ఎ.హెచ్. సత్య నిహంత్ 80వ ఆలిండియా ర్యాంకు, కే.కీర్తి ఐశ్వర్య 89వ ఆలిండియా ర్యాంకు, జి. జగదీష్ వెంకట సీతారామ్ 100వ ఆలిండియా ర్యాంకు, ఎ.చరణ్ ఉమేష్ 170వ ఆలిండియా ర్యాంకు, ఎం.విశ్వక్ 233వ ఆలిండియా ర్యాంకు, వి.వంశీకృష్ణ 268వ ఆలిండియా ర్యాంకు, టి. సాయి భవ్యశ్రీ 330వ ఆలిండియా ర్యాంకు సాధించారు. మరియు 430, 482, 496 .. వంటి వివిధ కేటగిరిల నుండి ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో ఆదిత్య ప్రభంజనం సృష్టించింది.

ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో, మా పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్‌కి ఈ విజయాలు నిలువుటద్దం వంటివి అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రెటరీ ఎన్.కృష్ణ దీపక్‌రెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్ ఇంటర్ విద్యార్థులతోనే మేము సాధించిన ఈ ఫలితాలతో జాతీయ స్థాయిలో ఆదిత్య మరొక్కసారి జయకేతనం ఎగురవేసిందని అన్నారు. ఈ సందర్భంగా జెఈఈ మెయిన్‌లో అత్యుత్తమ ఆలిండియా ర్యాంకులను సాధించిన విద్యార్థులను, అందుకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. మా మీద విశ్వాసంతో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రుల ఆశలను సఫలీకృతం చేయగలిగామని తెలియజేసారు.

ఆలిండియా ఆల్ కేటగిరీల నుండి 100 లోపు 6 మంది, 500 లోపు 13 మంది, 1000 లోపు 34 మంది, 2000 లోపు 52 మంది, 5000 లోపు 110 మంది విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, ప్రిన్సిపాల్స్ జె. మెయిన, కోఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి. రాఘవరెడ్డి, ఎస్.పి. గంగిరెడ్డి, పి.సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

## రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి

- గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం రావాలని ప్రజలందరూ ఒకసారి అవకాశం కల్పించాలని పి.గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఓటర్లను కోరారు. పి.గన్నవరం నియోజకవర్గం పరిధిలోని అంబాజీపేట మండలం వక్కలంక, కముజువారి లంక, ఇరుసుమండ గ్రామాలలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటికి తిరిగి ఎన్నికల ప్రసారం నిర్వహించారు. కముజువారిలంకలో కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు (పండు) ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వక్కలంక, ఇరుమండ గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని, చంద్రబాబు, పవన్, మోదీ ల వలనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. అమలాపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధూర్‌కు సైకిల్ గుర్తుపై అలాగే పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో అడుగడుగునా హరీష్, సత్యనారాయణలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ గెలుపుకు మద్దతుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆంధ్రాబ్యాంక్ మాజీ డైరెక్టర్ పరసా పరమేశ్వరరావు ప్రచారంలో పాల్గొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త నామన రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, గణపతి రాఘవులు, వాసంశెట్టి చినబాబు వరలక్ష్మి, దొమ్మేటి సాయి కృష్ణ, పెదపూడి శ్రీనివాసరావు, యనమదల రాజబాబు, వక్కలంక బుల్లియ్య, దువ్వూరి సురేష్, అధిక సంఖ్యలో జనసైనికులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.